ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 23 ఆగస్టు 2025





# రాజా బహదూర్ వెంకట రామా రెడ్డికి ఘనంగా శ్రద్ధాంజలి

హైదరాబాద్, రోమింగ్ న్యూస్: హైదరాబాద్ ప్రజల సేవ, సామాజిక ఉన్నతి, మరియు విద్యారంగంలో అద్భుతమైన కృషి చేసిన పురశేఖా పురుషుడు రాజా బహదూర్ వెంకట రామా రెడ్డి 156వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఆయనకు ఘనంగా శ్రద్ధాంజలి సమర్పించారు. ఈ సందర్భంగా ట్రస్మా జాతీయ నాయకులు కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి సభలో ఆయన చేసిన సేవలను కొనియాడారు.



ఒక అన్వేషకుడు మరియు ప్రజా సేవకుడు

వనపర్తి సంస్థానంలోని రాయన్నపేటలో ఆగస్టు 22, 1869న జన్మించిన వెంకట రామా రెడ్డి గారు బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. ఆ తరువాత వాహబ్ సంరక్షణలో పెరిగి, ఒక నైతికతా పరాయణ నాయకులుగా ఎదిగారు.

కేవలం 18 ఏళ్ల వయసులో హైదరాబాద్ పోలీస్ సర్వీస్‌లో చేరిన ఆయన, హైదరాబాద్‌కు మొదటి భారతీయుడు మరియు మొదటి హిందూ పోలీస్ కమిషనర్ (కోట్వాల్) గా 14 సంవత్సరాలు విశేష సేవలందించారు. ఆయన నిజాయితీ, అంకితభావానికి గుర్తింపుగా నిజాం నుండి "రాజా బహదూర్" బిరుదు మరియు బ్రిటిష్ ప్రభుత్వం నుండి OBE (ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్) పురస్కారం లభించాయి.

**విద్యకు పెద్ద పీట**

విద్యా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిన రాజా బహదూర్, అనేక విద్యా సంస్థల స్థాపనలో కీలక పాత్ర పోషించారు. వాటిలో కొన్ని:

రెడ్డి హాస్టల్: 1917/1918లో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన పేద విద్యార్థులకు ఆశ్రయం మరియు విద్యను అందించడానికి దీనిని స్థాపించారు.

మహిళా విద్య: మూతపడే స్థితిలో ఉన్న నారాయణగూడ గర్ల్స్ హైస్కూల్ మరియు మాదపతి హనుమంతరావు గర్ల్స్ హైస్కూల్ వంటి సంస్థలను కాపాడి వాటి వృద్ధికి కృషి చేశారు.

ఆర్బీవీఆర్ఆర్ మహిళా కళాశాల: 1924లో హైదరాబాద్‌లో మహిళల కోసం మొట్టమొదటి కళాశాలలలో ఒకటైన రాజా బహదూర్ వెంకట రామా రెడ్డి మహిళా కళాశాల స్థాపనలో ప్రముఖ పాత్ర పోషించారు.

అంతేకాకుండా, తెలుగు భాషా సంరక్షణ మరియు దాని అభివృద్ధికి కూడా ఎనలేని కృషి చేశారు.

సామాన్య జీవితం మరియు శాశ్వత వారసత్వం

ఎన్నో గౌరవాలు, పదవులు ఉన్నప్పటికీ, రాజా బహదూర్ గారు ఒక నిరాడంబరమైన, నిజాయితీగల వ్యక్తిగా జీవించారు. 1953లో ఆయన మరణించినప్పటికీ, ఆయన సేవలు, విలువల ద్వారా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు.

ఆయన పేరుతో స్థాపించిన రాజా బహదూర్ వెంకటరామ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ మరియు ఆయన స్థాపించిన విద్యాసంస్థలు నేటికీ ఆయన వారసత్వాన్ని సజీవంగా ఉంచుతున్నాయి.

ఈ సందర్భంగా, ఈ ప్రెస్ నోట్‌ను జారీ చేసిన డాక్టర్ లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, సేవ, విద్య, మరియు వినమ్రత యొక్క శక్తిని ఈ జయంతి మనకు గుర్తుచేస్తుందని కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి సభలో పేర్కొన్నారు.

# సురవరం మరణం పట్ల కేసీఆర్ సంతాపం



హైదరాబాద్, రోమింగ్ న్యూస్: సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు.

పీడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసే కమ్యూనిస్టు పార్టీ నేతగా తన జీవితకాలం కృషి చేసిన తెలంగాణ మట్టి బిడ్డ సురవరం, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారితో తనకున్న అనుబంధాన్ని కేసీఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సురవరం మరణం తీరని లోటు: గొట్టిపర్తి భాస్కర్

**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:** సీపీఐ అగ్ర నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మరణించారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని తన సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

జర్నలిస్టుగా సురవరంతో గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఒక కొండ్రవుపల్లి అనే మారుమూల పల్లెలో జన్మించి సీపీఐ పార్టీలో జాతీయ స్థాయి నేత గా ఎదిగారని, వారు ఎన్నో ప్రజా పోరాటాలు , ఉద్యమాలు చేశారని ఈ సందర్భంగా భాస్కర్ వారిని స్మరించుకున్నారు.

# యశస్వినిరెడ్డి హృదయాన్ని హత్తుకున్నారు



కొడకండ్ల,రోమింగ్ న్యూస్: ఒక హృదయాన్ని హత్తుకునే ఘటనలో వికలాంగుడు సమర్పించిన పూలబొకేను గౌరవంగా స్వీకరిస్తూ తలవంచి స్పందించిన ఎమ్మెల్యే స్థానికుల మనసులను గెలుచుకున్నారు. ప్రజల పట్ల వినయంగా, గౌరవంగా వ్యవహరించిన ఆమె ఈ ఆచరణ, ప్రజాప్రతినిధిగా ఉన్నతమైన విలువలను ప్రతిబింబిస్తుంది. సామాన్య ప్రజల భావాలను అర్థం చేసుకొని వారిని గౌరవించడం ద్వారానే ప్రజాసేవ యొక్క అసలు అర్థమని అందరికీ అర్థమయ్యే విధంగా ఆమె శుక్రవారం కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లి శివారు పెద్దబాయి తండాలో నిరూపించింది పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్వినిరెడ్డి ఓ అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు రాగానే పార్టీ కార్యకర్తలు గుమి కూడారు ఆ జనంలో ఓ వికలాంగుడు పూల బొకే తో ఉండటాన్ని గమనించి ఎమ్మెల్యే గుమికూడిన జనం నుండి వికలాంగుని వద్దకు వెళ్లి బొకేను తీసుకొని అతనితో మాట్లాడి మనోధైర్యాన్ని కల్పించారు, ప్రజలకు దగ్గరగా, వినయంగా ఉండే నాయకత్వమే నిజమైన న్యాయకత్వమని ఈ దృశ్యం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



కొడకండ్ల, రోమింగ్ న్యూస్: కొడకండ్ల మండలంలోని ఏడునూతుల గ్రామానికి చెందిన వివిధ కులస్తులు 10 కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరగా వారిని ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు సర్వర్ యాకూబ్ కుక్కల సోమయ్య రూపని ఐలయ్య లింగయ్య చిన్నబోయిన సోమలింగం చిన్నబోయిన లింగయ్య రాంపల్లి సంజీవ కుటుంబాలు కాంగ్రెస్ లో చేరారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ స్థానిక నాయకులు ఈరెంటి సాయి కృష్ణ అంజయ్య ఎలికట్టే వెంకన్న సునీల్ రెడ్డి వెంకన్న ధర్మారపు బిక్షపతి రాజేష్ నాగరాజు మసురం రవీందర్ వీరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఆలేరులో మట్టి వినాయకుల తయారీ ప్రారంభం



ఆలేరు, రోమింగ్ న్యూస్: ఆధ్యాత్మిక రంగంలో గత 30 సంవత్సరాలు నుండి సేవలందిస్తూ మరియు సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి ఆంజనేయస్వామి గారు ఈరోజు ఆలేర్ పట్టణంలో స్థానిక తన స్వగృహం వద్ద మట్టి వినాయకుడు తయారీ ప్రారంభించడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశం పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి భువనగిరి పట్టణం మరియు యాదగిరిగుట్ట రాజాపేట రఘునాథ్ పురం ఆలేరు మండలాల్లో గత పది సంవత్సరాల నుండి మట్టి గణపతి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతున్నది అలాగే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను వాడడం వల్ల పర్యావరణం దెబ్బతింటున్నది కావున ప్రజలందరూ కూడా వినాయక చవితి రోజు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని కోరడమైనది అలాగే ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది

# ఆ ఇద్దరికీ పార్టీలో ప్రాథమిక సభ్యత్వం లేదు




## కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురేష్

**కొడకండ్ల, రోమింగ్ న్యూస్:** కొడకండ్ల మండల కేంద్రం నుండి గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ లో చేరినట్లు ప్రకటించుకున్న మాజీ ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మి ఆమె భర్త కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అమరేందర్ రెడ్డి లకు కాంగ్రెస్ పార్టీలో ప్రాథమిక సభ్యత్వం కూడా లేదని వారి చేరికతో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కొడకండ్ల మండలకాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ జనగామ డిసిసి జిల్లా కార్యదర్శి ధర్మారపు భిక్షపతి అన్నారు. శుక్రవారం సాయంత్రం పార్టీ మండల కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు విజయలక్ష్మి దంపతులు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు రావడంతో, స్థానిక నాయకులు వారికి పలుమార్లు హెచ్చరికలు జారీ చేశారు.

పార్టీ లో కనీస ప్రాథమిక సభ్యత్వం లేకపోయినప్పటికీ, మధ్యవర్తుల ద్వారా కాంగ్రెస్‌లో చేరి కండువాలు కప్పుకున్న దంపతులు, తరచూ పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపణ చేసారు

ఇటీవల స్థానిక నేతలు వారి నివాసానికి వెళ్లి ఇకపై పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు కొనసాగితే తగిన చర్యలు తప్పవు" అని స్పష్టంగా తెలియజేశారు. కాగా నిన్న అమరేందర్ రెడ్డి %-% విజయలక్ష్మి దంపతులు కాంగ్రెస్ పార్టీని వీడి, బీఆర్ఎస్‌లో చేరినట్లు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో ప్రకటించుకున్నారు అయితే వీరికి కనీసం ప్రాథమిక సభ్యత్వం కూడా లేదని వీరి రాకను పార్టీలో చేరినప్పటి నుండి పరిశీలించిన మండల నాయకత్వం కనీసం ప్రాథమిక సభ్యత్వం ఇవ్వలేదని ఈ సందర్భంగా సురేష్. భిక్షపతి గుర్తు చేశారు వారి చేరికతో కాంగ్రెస్ కు ఎలాంటి సంబంధం లేదని దయాకర్ రావు ఆడుతున్న కొన్ని డ్రామాల్లో భాగమే టిఆర్ఎస్ లో చేరికలు అన్నారు టిఆర్ఎస్ పార్టీలో భార్యాభర్తలు ఇద్దరికీ ఎంపీటీసీగా మార్కెట్ డైరెక్టుగా అవకాశం ఇస్తే రాజకీయ నీతి లేకుండా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించకున్నా అధికార పార్టీ యావాలో కాంగ్రెస్ లో చేరారని ఈ సందర్భంగా వారు అన్నారు బీసీ సామాజిక వర్గానికి చెందిన బబ్బురి శ్రీకాంత్ తో డబ్బులు ఖర్చు చేపిస్తూ రాజకీయంగా అణగదొక్కేందుకు దయాకర్ రావు కుట్రపడ్డారని

ఈ సందర్భంగా వారు ఆరోపణ చేశారు గత అర్థ సంవత్సర క్రితమే దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గం నుంచి వర్ధన్నపేట నియోజకవర్గానికి వెళ్లి అక్కడ పార్టీ కార్యాలయాన్ని కూడా ప్రారంభించుకున్నాడని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు అయితే వ్యాపారవేత్త అయిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఎదుగుదలని ఓర్వలేని దయాకర్ రావు ఆయన ఆస్తులను విచ్చలవిడిగా ఖర్చు చేపిస్తూ ఉనికిని చాటుకునేందుకు దయాకర్ రావు ప్రయత్నం చేస్తున్నాడని ఈ సందర్భంగా వారు ఆరోపించారు ఈ సమావేశంలో పార్టీ నాయకులు అందే యాకయ్య పసునూరి మధుసూదన్ పార్టీ నాయకులు అంజయ్య వీర్య నాయక్ జంపాల శ్రీనివాస్ సోమశేఖర్ రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

